## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బంజారాహిల్స్,జనవరి 19: విద్యుత్ కేబుళ్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల కత్తిరింపు తదితర పనుల కారణంగా బంజారాహిల్స్ సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టీజీఎస్పీడీసీఎల్ బంజారాహిల్స్ ఏడీఈ గోపి ఒక ప్రకటనలో తెలిపారు.

- జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 22 సబ్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 22, 23, 24, రోడ్డు నంబర్ 31, 32, 33, 36, రోడ్డు నంబర్ 10బీ, రోడ్డు నంబర్ 10(సి) రోడ్డు నంబర్ 25 ప్రాంతాలు,
- బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 13 సబ్ స్టేషన్ పరిధిలోని రోడ్డు నంబర్ 13, అమేదా బస్తీ, ఐఏఎస్ క్వార్టర్స్, ఎన్బీనగర్, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నంబర్ 13, బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్, సరస్ హోటల్, అమీద్ డెయిరీ ఫామ్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కరెంట్ సరఫరా ఉండదు.
- యూసుఫ్‌గూడ సబ్ స్టేషన్ పరిధిలోని జూబ్లీ హిల్స్ ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ, సీఆర్‌పీఎఫ్ గేట్, కుందా సురేంద్ర నివాసం, చిరంజీవి తల్లి ఇంటి ప్రాంతం ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి 11:15 వరకు కరెంట్ సరఫరా ఉండదు.
- ప్లెజెంట్ వ్యాలీ, గాయత్రీ హిల్స్, పోలీస్‌లైన్స్ గేట్ తదితర ప్రాంతాల్లో ఉదయం 11:30 నుంచి 11: 50 వరకు కరెంట్ సరఫరా ఉండదు.
- జూబ్లీహిల్స్ సబ్ స్టేషన్ పరిధిలోని జూబ్లీ హిల్స్ రోడ్డు నంబర్ 36, పెద్దమ్మ గుడి కమాన్, డౌన్ టౌన్ పబ్, రోడ్డు నంబర్ 40, క్రోమా తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు కరెంట్ సరఫరా ఉండదు.
- సాయంత్రం 4 నుంచి 5 వరకు జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36, 40, 41, 42, 43, 44, 39 ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## 25న దేశభక్తి గీతాలు

రవీంద్రభారతి, జనవరి 19 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25న బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో దేశభక్తి గీతాలు, పాటలు, కవితలు, నాట్య సంబురాలు నిర్వహిస్తున్నట్లు సర్వే జనా సుఖినో భవంతు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఈఎస్ ఎస్ నారాయణ మాస్టర్ తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. దేశభక్తి గీతాలు, కూచిపూడి, భరతనా ట్యం, పేరిణి నృత్యం, మిమిక్రీ, మ్యూ జిక్, కరాటే, కుంగ్‌ఫూ, మ్యూజికల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్, సీనియర్, సూపర్ సీని యర్ విభాగాల్లో పోటీలు నిర్వహి స్తున్నామని చెప్పారు. ఆసక్తి గల వారు ఈనెల 20 లోగా తమ పేర్లను 9652347207 నంబర్‌కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలన్నారు.

# ఇంకా ఆరు రోజులే..!

గుంతలమయంగా డాక్టర్స్ కాలనీ రోడ్డు

- కార్పొరేషన్ పరిధిలో ముగియనున్న ప్రజాప్రతినిధుల పదవీకాలం
- ఏడాదిగా నిలిచిన అభివృద్ధి పనులు
- ఇబ్బందుల్లో స్థానికులు

బండ్లగూడ,జనవరి 19 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజా ప్రతినిధుల పదవీకాలం మరో ఆరు రోజుల్లో ముగియనుంది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగర శివారు ప్రాంతమైన బండ్లగూడ జాగీర్‌తో పాటు మరో నాలుగు గ్రామాలు, మూడు అమ్లెట్ గ్రామాలతో కలిసి గ్రామ పంచాయతీల నుంచి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు.2019 జనవరి 27న ప్రజాప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేయగా ఈ నెల 26తో వారి పదవీ కాలం ముగియనుంది. నాటి నుంచి నాలుగు సంవత్సరాల పాటు అభివృద్ధికి ఎక్కడ ఆటంకం లేకుండా సజావుగా సాగాయి. సంవత్సర కాలంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్పొరేషన్‌లో మేయర్ మహేందర్‌గౌడ్‌పై ఆరోపణలు చేసి ఆయనను గద్దె దింపేందుకు ప్రస్తుత మేయర్‌తో పాటు కొంత మంది కార్పొరేటర్లు కంకణం కట్టుకున్నారు. దీంతో అభివృద్ధి పనులపై శ్రద్ధ పెట్టలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు రెండో మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి వారికి మద్దతు తెలిపిన వారు సైతం దూరంగా ఉంటూ వస్తున్నారు.ప్రజల సమస్యలను గాలికి వదిలేశారు.దీంతో పలు కాలనీలలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

### ఎక్కడి సమస్యలు అక్కడే...

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక కాలనీలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గంధంగూడ,బైరాగిగూడ,డాక్టర్స్ కాలనీ,బృందావన్ కాలనీ, కిస్మత్‌పూర్ తదితర ప్రాంతాలలోని కాలనీలో కనీసం డ్రైనేజీ,రోడ్లు,విద్యుత్ దీపాలు,మంచినీరు వంటివి లేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రజా ప్రతినిధుల పదవీకాలం ఆరు రోజులలో ముగిస్తుండటంతో తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు.

సాయిబాబా నగర్‌కాలనీలో మట్టి రోడ్డు

### డాక్టర్స్ కాలనీలో సమస్యల తాండవం

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీలో డ్రైనేజీ నిర్మాణంతో పాటు రోడ్లు లేక పోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అదేవిధంగా సరైన డైనేజీలు లేక రోడ్లపైనే డ్రైనేజీ పారుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నది. గుంతల మయంగా మారిన రోడ్లతో రాకపోకలకు ఇబ్బందులు తతెత్తున్నాయని వాపోయారు. – గౌస్, స్థానికుడు

### అన్ని ఇబ్బందులే...

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కిస్మత్‌పూర్ సమీపంలోని అన్ని కాలనీలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.రోడ్లు,డ్రైనేజీ,విద్యుత్ దీపాలు, అనేక సమస్యలు పేరుకుపోయాయి. ఇబ్బందులపై తాను అనేక మార్లు అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. మన్నె మోహన్, కాంగ్రెస్ నాయకుడు

## బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయండి

ఉడ్డెంగడ్డ రైల్వే స్టేషన్ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఫ్లై ఓవర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న నీపీఎం నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 19: బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనకడన సాగుతుండడంతో ఈ దారి గుండా ప్రయాణించేందుకు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్ర కుమార్ కోరారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఉడ్డెంగడ్డ రైల్వే స్టేషన్ నూతన బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్న నేపథ్యంలో పనుల్లో వేగం పెంచాలని కోరుతూ ఆదివారం సీపీఎం పార్టీ నాయకులు వెంకటయ్య అధ్యక్షతన బ్రిడ్జి ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రుద్రకుమార్ హాజరై మాట్లాడుతూ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఉడ్డెంగడ్డ రైల్వే స్టేషన్ దగ్గర ఫ్లై ఓవర్ పనులు ఇప్పటి వరకు పూర్తి చేయకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు ఎన్.జంగయ్య, బచ్చల కూర స్వామి, మధుసుదన్‌రెడ్డి, శ్రీనివాస్, భీమయ్య, చాంద్‌పాషా, ఇమ్రాన్, జహంగీర్, జి.ఎం.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

బాధిత కుటుంబ సభ్యుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మాజీ సర్పంచ్ దండుఇస్తారి తదితరులు

శంషాబాద్ రూరల్ : బాధిత కుటుంబ సభ్యుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సుల్తాన్‌పల్లి మాజీ గ్రామ సర్పంచ్ దండుఇస్తారి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పేద వర్గాల కోసం ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వారికి వైద్యసేవలం దిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామానికి చెందిన ఎల్లని కృష్ణగౌడ్ అనారోగ్యానికి గురికావడంతో ఆయన శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. అతడికి రూ. 60 వేల చెక్కు రావడంతో కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పాండురంగారెడ్డి, శివ గౌడ్, మైలా రం అశోక్, సుధాకర్, తేజ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎగ్జిబిషన్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు

అబిడ్స్, జనవరి 19 : నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో సందర్శకుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మైదానంలోని పెండాల్‌లో కే. రాధిక బృందం కూచిపూడి నృత్యం చేసి సందర్శకులను అలరించారు. ఎగ్జిబిషన్ సొసైటీ కల్చరల్ కన్వీనర్ ముఖీర్ హైదర్ పాల్గొని వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## డీ సన్స్ పటోలా.. వస్త్ర ప్రదర్శన ప్రారంభం

సిటీబ్యూరో, జనవరి 19(నమస్తే తెలంగాణ): బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1లోని లేబుల్స్ పాప్-ఆప్‌లో డీ సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన ఆదివారం ప్రారంభించారు. సామాజికవేత్త అలేఖ్యరెడ్డి వస్త్ర ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విభిన్నమైన హ్యాండ్లూమ్స్ చీరలతోపాటు, పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్స్, సిల్క్ వస్త్ర ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శించడం అభినందనీయమన్నారు. చేనేత కార్మికుల నుంచి నేరుగా వినియోగదారులకు అందించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. డీ సన్స్ పటోలా ఆర్ట్స్ నిర్వాహకులు భవిన్ మాట్లాడుతూ... నేత కార్మికులను ప్రోత్సహించడంతోపాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన లక్ష్యమన్నారు. జనవరి 27 వరకు ఈ వస్త్ర ప్రదర్శన ఉంటుందన్నారు. ఒకే వేదికపై వైవిధ్యమైన హ్యాండ్లూమ్స్ కలెక్షన్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పటాన్ పటోలా, బనారస్, జరీ కోట, చందేరి, కశ్మీరీ, మహేశ్వరీ, వెంకటగిరి పట్టు, కంచిపట్టు, లక్నోవి చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 10వేల రకాల వస్త్రోత్పత్తులు ఉన్నాయన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన సిల్క్ కో ఆపరేటివ్ సొసైటీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయన్నారు.

రేషన్ కార్డుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

రేషన్ కార్డుల సర్వే వేగవంతం చేయాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రహ్మత్‌నగర్‌లో ఇన్‌చార్జి ఏఎంసీ బాలరాజ్‌తో కలిసి రేషన్ కార్డుల సర్వేపై సమావేశం నిర్వహించారు.అనంతరం సర్వేలో పాల్గొని సర్వే పారదర్శకంగా నిర్వహించి రేషన్ కార్డు లేని నిరుపేదలకు లబ్ధిచేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజిస్టు ఏఈ సావిత్రి, సర్వే సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. – జూబ్లీహిల్స్,జనవరి19

## క్యాన్సర్ వస్తే ..ఆందోళన వద్దు

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

మార్కండేయ భవన్‌లో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 19: క్యాన్సర్ బారిన పడినవారు ఆందోళన చెందకుండా ధైర్యంతో చికిత్స చేయించుకుంటే తగ్గుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. ఎలాంటి వ్యాధులకైనా ధైర్యమే సగం బలమన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలిపురంలోని మార్కండేయ భవన్‌లో కిమ్స్ ఆసుపత్రి అంకాలజీ విభాగం అధిపతి మధుదేవరశెట్టి ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ఇటీవలి కాలంలో చాలా మంది యువత మద్యం అధికంగా సేవిస్తున్నారన్నారు. అధిక మద్యం సేవించడం, సిగరెట్లు తాగడం, గుట్కాలు తినడం ఇలాంటి అలవాట్లు అన్ని క్యాన్సర్ కారకాలని వైద్యులు చెబుతున్నా.. యువత పెడచెవిన పెడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కిమ్స్ ఆసుపత్రి క్యాన్సర్ వైద్య నిపుణులు మధు దేవరశెట్టి మాట్లాడుతూ సరైన అవగాహన లేక చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు.నగరంలో ఎలాంటి క్యాన్సర్ అయినా తగ్గించే అధునాతన వైద్యం అందుబాటులో ఉందన్నారు. క్యాన్సర్ బారిన పడిన తరువాత చికిత్స తీసుకోవడం కంటే దరి చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టిసారించాలన్నారు. ఈ సందర్భంగా కిమ్స్ వైద్యులు స్థానికులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యు లు డాక్టర్ అన్వర్ అహ్మద్, డాక్టర్ కార్తీక్, ధనుంజయ్, గంజి వెంకటేష్, సరికొండ వెంకటేష్, డి.వి. కుమార్ పాల్గొన్నారు.

## అలరించిన 'యువ భువన విజయం' రూపకం

కళాకారులను సత్కరించిన వక్తలు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 19: శ్రీకృష్ణదేవ రాయ తెలుగు భాషా నిలయం, చిమ్మపూడి ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం జరిగిన యువ భువన విజయం సాహిత్య, సంగీత రూపకం అలరించింది. శ్రీకృష్ణదేవరాయల కాలంలో విశిష్టమైన భువన విజయం రూపకాన్ని నేటితరానికి తెలియజేయాలనే లక్ష్యంతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని శాస నమండలి సభ్యులు సురభివాణీదేవి, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి భాషా నిలయం కార్యవర్గాన్ని ప్రశంసించారు. భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి. ఉదయవర్లు, తెలుగు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య వెల్దండ నిత్యానందరావు, సాహితీవేత్తలు డాక్టర్ ఓలేటి పార్వతీశం, డాక్టర్ మరుమాముల దత్తాత్రేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గురువులను అలరించిన 'నర్తన' అభినయం

తెలుగు యూనివర్సిటీ, జనవరి 19 : పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం 'నవజనార్దన పారిజాత శ్వీక'న ప్రముఖ నృత్యగురువులు సంధ్యాపవన్ కమార్తె, యువ కళాకారిణి నర్తన చక్కని అభినయంతో ఆహూతుల ప్రశంసలందుకుంది. వాగ్దేవి ఆర్ట్స్ అకాడమీ, స్వరనర్తన సంస్థ సంయుక్తాధ్వర్యంలో ఆంధ్రనాట్య సంప్రదాయంలో సత్యభామ శ్రీకృష్ణుల మధ్య జరిగే భామాకలాపం ప్రణయగాథ ఆధారంగా తన నాట్యంతో అలరి ంచింది. కేంద్రసంగీత నాటక అకాడమీ అవార్డుగ్రహీత డాక్టర్ కళాకృష్ణ, పద్మశ్రీ ఉమామహేశ్వరి, భాజాపా మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి, నటులు మధుసూదన్ తదితరులు నర్తనను అభినందించారు.

### లంగాడి ఛాపియన్‌షిప్ అబ్జర్వర్‌గా

## మైలారం ప్రభాకర్ ఎంపిక

శంషాబాద్ రూరల్, జనవరి 19 : 14వ సీనియర్ జాతీయ లంగాడి ఛాపియన్‌షిప్ అబ్జర్వర్‌గా శంషాబాద్ మండలం నానాజీపూర్ గ్రామానికి చెందిన మైలారం ప్రభాకర్‌ను లంగాడి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి సురేష్ గాంధీ ఎంపిక చేసినట్లు ఆదివారం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు తమిళనాడులో జరిగే 14వ సీనియర్ జాతీయ ఛాపియన్‌షిప్‌నకు తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటి వరకు అనేక టోర్నమెంట్‌లో పాల్గొని పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు న్యాయం చేశామని తెలిపారు. అందులో తనకు అవకాశం కల్పించిన ఫెడరేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు.

### గురుకుల్ స్థలం అగ్రిమెంట్‌ను ఉపసంహరించుకోవాలి

సుల్తాన్‌బజార్: బేగంపేట్ కుందన్‌బాగ్‌లోని వైదికాశ్రం కన్యా గురుకుల్ స్థలాన్ని బిల్డర్‌లకు చేసిన అగ్రిమెంట్‌ను తక్షణమే ఉప సంహరించుకోవాలని ఆర్య సమాజ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆదివారం రాజమోహల్లాలోని నరేంద్ర భవన్ వద్ద వైదికాశ్రం కన్యా గురుకుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆర్య సమాజ్ ప్రతినిధులు ధర్నా నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆర్య సమాజ్ ప్రతిని ధులు భరత్ ముని,డాక్టర్ ధర్మతేజ,క్రిష్ణారెడ్డి,ధర్మపాల్‌లు మాట్లాడుతూ ఆర్యప్రతినిధి సభ అధ్యక్షుడు విఠల్‌రావ్ వైదికాశ్రం కన్యా గురుకులం కుందన్‌బాగ్,బేగంపేట్‌లోని నాలుగున్నర ఎకరాల స్థలాన్ని బిల్డర్ లకు డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని అన్నారు. దాతలు ఇచ్చిన స్థలం ఆర్య ప్రతినిధి సభకు ఎలాంటి సంభంధం లేకపోయిన చట్ట వ్యతిరేకంగా బిల్డర్లకు అగ్రిమెంట్ చేయడాన్ని నిరసిస్తూ తక్షణమే ఆ అగ్రిమెంట్‌ను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.రెండు మూడు రోజులలో జీహెచ్ఎంసీ కమీషనర్‌ను కలిసి కుందన్‌బాగ్ వైదికాశ్రం కన్యా గురుకుల స్థలంలో ఎటువంటి కట్టడాలకు అనుమతి ఇవ్వవద్దని వినతి పత్రాన్ని ఇస్తామమాజ్ ప్రతినిధులందరిని కలుపుకొని కన్యా గురుకుల పరిరక్షణకై పెద్దెత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం నరేంద్రభవన్‌లో నిర్వహించిన ఆర్య ప్రతినిధి సభ ప్రత్యేక ప్రతినిధుల సభలో ఎంతో మంది స భ్యులు ఈ అగ్రిమెంట్‌ను వ్యతి రేకించారు.

## సీపీఎం మహాసభలను జయప్రదం చేయండి

మణికొండ నెమలినగర్‌లో మహాసభల కోసం విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

మార్కండేయ నగర్‌లో సీపీఎం పార్టీ మహాసభల కోసం విరాళాలు సేకరిస్తున్న నాయకులు

మణికొండ, జనవరి 19: ఈ నెల 25 నుంచి జరిగే సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని రంగారెడ్డి జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు డి.జగదీష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కరత్‌లు కోరారు. గండిపేట మండల సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం.అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహా సభలను జయప్రదం చేయడం కోసం సీపీఎం పార్టీ మణికొండ మున్సిపాలిటీ నెమలినగర్ ప్రజల వద్దకు వెళ్లి మహాసభల నిర్వహణకు అయ్యే ఖర్చు ఆర్థిక సహకారం చేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు.

ఈ నెల 25 నుంచి 28 వరకు జరిగే మహా సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దప్పు ప్రవీణ్‌కుమార్, నాయకులు నాగేష్‌గౌడ్, రాఘవేందర్, రామాంజనేయులు, లక్ష్మణ్ కుమార్‌గౌడ్ , పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### కర పత్రాలు పంపిణీ

మైలార్‌దేవ్‌పల్లి: నిత్యం ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం పోరాడుతున్న సీపీఎం పార్టీకి ప్రజల మద్దతు మెండుగా లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్రకుమార్ అన్నారు. సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభలను జయప్రదం చేయాలని కోరుతు మార్కండేయనగర్, బాబు ల్‌రెడ్డినగర్ బస్తీల్లో ప్రజల వద్దకు వెళ్లి మహాసభల నిర్వహణకు అయ్యే ఖర్చు ఆర్థిక సహకారం చేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. మహాసభలను విజయవంతం చేసేందుకు పరిశ్రమ యజమానులు, బిజినెస్ వ్యక్తులు, ప్రజలు, కార్మికులు, మేధావులు, విద్యార్థులు తోచిన ఆర్థిక సహకారం చేసి ప్రజా పోరాటాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు భాస్కర్, ఎన్.జంగయ్య, బచ్చలకూర స్వామి, వెంకటయ్య, జి.ఎం.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పాత్రికేయుడు మృతి

రమేష్(ఫైల్)

వెంగళరావునగర్, జనవరి 19:రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, దవాఖానలో చికిత్స పొందుతున్న సీనియర్ పాత్రికేయుడు రమేష్(56) మృతి చెందారు. సంక్రాంతి రోజున సాయంత్రం తన మేనల్లుడితో కలిసి డ్రై ఫ్రూట్స్ కొనుగోలు చేసేందుకు ఎస్.ఆర్. నగర్‌లోని ఉమేష్‌చంద్ర విగ్రహం నుంచి బల్కంపేట వెళ్లే మార్గం లో బైక్‌పై వెళ్తుండగా ఓ హోటల్ వద్ద వెనుక నుంచి మితిమీరిన వైగంతో వచ్చిన మరో బైక్ రమేష్ నడుపుతున్న బైక్‌ను ఢీకొట్టారు. ఈ ఘటనలో కిందపడిపోయిన రమేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అపస్మారక స్థితిలో ఉన్న రమేష్‌ను స్థానికులు సమీపంలోని దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతున్న రమేష్ పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందారు. పోస్టుమా ర్టం అనంతరం రమేష్ మృతదేహాన్ని బంధువులకు అప్పగించున్నామని పోలీసులు తెలిపారు. రెండు దశాబ్దాల నుంచి పాత్రికేయ వృత్తిలో ఉన్న రమేష్ నిబద్ధతతో పనిచేసేవారని..నీతి, నిజాయితీ, విలువలకు కట్టుబడి పనిచేశారని జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. అతని పార్థివ దేహానికి నివాళులర్పించారు. ప్రమాదానికి కారణమైన నిందితులను త్వరలో పట్టుకుంటామని ఇన్‌స్పక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు.

### రిటైర్డ్ డిఫెన్స్

## ఉద్యోగి అదృశ్యం

రామ్ కుమార్ (ఫైల్)

ఖైరతాబాద్, జనవరి 19 : మద్యం తీసుకొని వస్తానని చెప్పి బయటకు వెళ్లిన ఓ విశ్రాంత డిఫెన్స్ ఉద్యోగి కనిపించకుండా పోయా డు. ఈ ఘటన ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం..ఆనంద్‌నగర్‌కాలనీలో నివాసం ఉండే రామ్‌కుమార్ (67) విశ్రాంత డిఫెన్స్ ఉద్యోగి. ఈ నెల 18న రాత్రి 10.30గంటల ప్రాంతంలో చింతల్‌బస్తీలో మద్యం కొనుక్కొని వస్తానని చెప్పి బయటకు వెళ్లాడు. కాని అర్ధరాత్రి దాటినా రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద ఆరాతీసినా ఫలితం లేదు. దీంతో ఆయన కుమార్తె నేహా రాటి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అసంఘటిత రంగ కార్మికులు ఏకం కావాలి

### ఫిబ్రవరి 5న జరిగే నిరసనను విజయవంతం చేయాలి..

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న యూసుఫ్

హిమాయత్‌నగర్,జనవరి19: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 5న జరిగే ఆందోళన కార్యక్రమాలకు కార్మికవర్గం సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.యూసుఫ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజు,రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ పిలుపునిచ్చారు.ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలోని కార్పొరేట్,మతోన్మాద శక్తుల అండదండలతో మూడోసారి అధికారంలో వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో అసంఘటిత రంగ కార్మికుల ప్రయోజనాల కోసం రూ.ఒక లక్ష కోట్లు కేట